18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 18 జనవరి 2025 | పేజీలు 9

## అర్జీదారులకు ఆపన్న హస్తం అందించి మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 11 మందికి రూ.34.50 లక్షలు అందచేసిన కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని

వివరాలు 8లో

## రాష్ట్ర పండుగలా
# ఫ్లెమింగో ఫెస్టివల్-2025



**చెంగాలమ్మ దేవస్థానం నుండి ప్రారంభం కానున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీ**

**ఫ్లెమింగో ఫెస్టివల్ -2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. పండగ వాతావరణంలో 18-01-2025 నుండి 20-01-2025 వరకు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్-2025 రోజు వారీ కార్యక్రమ వివరాలు.

**ప్రారంభ తేదీ:-** 18.01.2025 ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూళ్లూరుపేట.

**మొదటి రోజు:-** జనవరి 18, 2025 కార్యక్రమ వివరాలు ఉదయం సూళ్లూరుపేట నందు వెలసి ఉన్న చెంగాలమ్మ దేవస్థానం నుండి ఊరేగింపుతో ప్రారంభం కానున్న ఫ్లెమింగో

మిగతా 2లో

## విద్యా వనరుల కేంద్రం మూసివేత

**పెద్దపంజాణి మేజర్‌న్యూస్:**

లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపంజాణి మండల విద్యా వనరుల కేంద్రాన్ని అర్ధాంతరంగా మూసేశారు. గత ఆరు నెలలుగా పెద్దపంజాణి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖారులు విధులు నిర్వహించకుండా స్థానిక మండల పరిషత్ కార్యాలయం మిద్దె పైన విధులు నిర్వహించడం గమనార్హం. కాగా విద్యా వనరుల కేంద్రం మూసివేతపై స్థానిక అధికారులకు ఎలాంటి సమాచారం లేకపోవడం గమనించదగ్గ విషయం. కాగా స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి అనుకొని ఉన్న మండల విద్యా వనరుల కేంద్రం పలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని కూడా స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పెద్దపంజాణి మండల విద్యావనరుల కేంద్రాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి

వివరాలు 5లో

## హెూటళ్లలో కోరలు చాస్తున్న ప్లాస్టిక్ భూతం

**ఇడ్లి తయారీ పాత్రల్లో సలసల కాగి కరిగి ఆహారంలో కలుస్తున్న ప్లాస్టిక్ విష రసాయనం**

**ప్రజల ఆరోగ్యాన్ని కబలిస్తున్న వైనం**

**పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్**

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

**వి.కోట, మేజర్‌న్యూస్:**

వి.కోటలో నడుస్తున్న టిఫిన్ హెూటల్లో సెంటర్లలో ప్లాస్టిక్ కవర్లను మితిమీరి వినియోగిస్తున్నారు. ఇడ్లీల తయారీపాత్రలలో ప్లాస్టిక్ కవర్లు నింపి ఇడ్లి తయారు చేస్తున్నారు. ఇడ్లీలతో పాటు ప్లాస్టిక్ కవర్లు సైతం కుతకుత ఉడికి అందులోని విష రసాయనాలు ఆహారంలో కలుస్తున్నాయి. చట్నీ, సాంబార్, పార్సిల్ కట్టాలన్నా ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లలో ప్లాస్టిక్ కవర్లు పెట్టి మరీ వడ్డిస్తారు. ప్రతి హెూటలూ క్యాన్సర్ రోగ వ్యాప్తి కారకాలుగా మారాయి. ఏ హెూటల్లో చూసినా ప్లాస్టిక్ భూతం తాండవం చేస్తూ కాలకూట విషం కక్కుతుంది. ప్లాస్టిక్ వినియోగం నిషిద్ధమని తెలిసినా, హెూటల్ యజమానులు దానినే ఉపయోగిస్తున్నారు. అది విషమని తెలిసీ చదువరులు సైతం ప్లాస్టిక్ కవర్ల పైనే బోంచేన్నారు. సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు మృగ్యం. కలడు కలడనెడి వాడు కలడో లేడో అన్న చందంగా ఆహార భద్రతాధికారి పరిస్థితి ఏర్పడింది.



## గంగా సాగరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు మృతి, 22 మందికి తీవ్ర గాయాలు**



**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరానికి అతి సమీపంలోని గంగాసాగరం వద్ద గురువారం అర్ధ రాత్రి 1గంట సమయంలో ఏపీఎస్ఆర్టీసీ వోల్వా బస్సు టిప్పర్‌ను ఢీకొన్న ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న తిరుపతికి చెందిన శ్రీధర్, పున్ చంద్ర తమిళనాడు కన్యాకుమారికి చెందిన జీవ, తంజావూరు ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలో మృతి చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న 22మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. తిరుపతి నుండి తమిళనాడు తిరుచ్చికి బయలుదేరిన ఏసి బస్సు 8372 గంగాసాగరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు చేరుకుంది బస్సులోని ప్రయాణికులు అందరూ నిద్ర అవస్థలో ఉండగా ఒక్కసారిగా బస్సు ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో బస్సు బోల్తా పడింది. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ప్రయాణికుల్లోని 22 మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాద సంఘటన సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్, పోలీసు ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన వారిని వేలూరు సీఎంసి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం అర్ధరాత్రి ఒంటిగంటకు సమయంలో చిత్తూరుకు ఏడు కిలోమీటర్ల దూరంలోని గంగాసాగరం వద్ద చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం సంఘటన చిత్తూరు నగరవాసులను దిగ్భ్రాంతికి గురి చేసింది. వోల్వ బస్సు టిప్పర్ ఢీకొన్న సంఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్న ప్రయాణికుల మృతదేహాలు, క్షతగాత్రుల ఆహాకారాలతో అటువైపుగా ప్రయాణిస్తున్న ప్రయాణికులు బస్సులు ఇతర వాహనాలను ఆపి సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న చిత్తూరు కలెక్టర్

మిగతా 2లో

## స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయండి :కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ ను విజయవంతం చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర– స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు.



కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకమైన పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛాంధ్ర – స్వచ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2025లోపు ఇంటింటి చెత్తసేకరణ100శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. నూతన సంవత్సరంలో క్లీన్ స్టార్ట్ అనే థీమ్ మన ఇల్లు, మన ఆఫీసు, సచివాలయాలు, బస్టాండ్లు, పరిసరాల పరిశుభ్రత పాటించడం చేయాలని అన్నారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం, సచివాలయాలు, ప్రకాశం పార్క్, శెట్టిపల్లి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. మూడవ శనివారం ప్రకాశం పార్కులో పరిశుభ్రత పనులు చేసి, మానవహారం ఏర్పాటు చేస్తామని, శెట్టిపల్లి లో పెద్ద చెత్తకుప్పను తొలగించి చెట్లు నాటే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఆటోలు సక్రమంగా రావడం లేదని, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ నెలాఖరులోపు అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరుగా తమ సిబ్బందికి ఇవ్వాలని, కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, తదితరులు ఉన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఏపీడబ్ల్యూజేఎఫ్ పుంగనూరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడుగా గుమ్మడూరు నూరేషా, సహాయ కార్యదర్శిగా అమ్మినేని గుర్రప్ప చౌదరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం పుంగనూరు నియోజకవర్గ కేంద్రలోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ఏపీడబ్ల్యూజేఎఫ్ పుంగనూరు నియోజకవర్గ కార్యవర్గంను రాష్ట్ర కమిటీ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.





రాష్ట్ర కమిటీ ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పిలుపు మేరకు జిల్లా ఎన్నికల అధికారి వి.జయచంద్ర ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ఐక్యమత్యం ముందుకు సాగాలన్నారు. జర్నలిస్టు లపై జరిగే దాడులను అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి వున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను జర్నలిస్టులు అందరికీ అందజేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నూరేషా, గుర్రప్ప చౌదరి మాట్లాడుతూ ఫెడరేషన్ నియమ, నిబంధనలు అనుగుణంగా జర్నలిస్టుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తమ నియామకానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జయరాజ్, జిల్లా నాయకులు బాల సుబ్రమణ్యం, సీనియర్ జర్నలిస్టులు మురళి, సలీం, కడియం మహేష్, తల్లా శ్రీనివాస్, సైఫుల్లా, అప్ప, సతీష్ పాల్గొన్నారు.

## ప్రయాగ్‌రాజ్‌లో గంగా హారతి సమర్పణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహా కుంభ మేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్‌లో అర్చకులు శుక్రవారం సాయంత్రం గంగా హారతి సమర్పించారు. ముందుగా శ్రీవారి నమూనా ఆలయం నుండి శ్రీ శ్రీనివాస స్వామిని దశాశ్వమేధ ఘాట్ వద్దకు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణ నడుమ వేంచేపు చేసి గంగా నదీ తీరంలో హారతి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, డిప్యూటీ ఈవో గుణ భూషణ్ రెడ్డి, సుపరింటెండెంట్ గురు రాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర పండుగలా ఫ్లెమింగో ఫెస్టివల్-2025

(మొదటిపేజీ తరువాయి)

ఫెస్టివల్ అనంతరం బెలూన్ విడుదల పూజా కార్యక్రమం, అథ్లెట్ల పరిచయం, ఎగ్జిబిషన్ స్టాల్స్ సందర్శన, ఉదయం 10 గంటలకు జ్యోతి ప్రజ్వలన, లోగో ఆవిష్కరణ, నృత్య ప్రదర్శనలు, పక్షి శాస్త్రవేత్తల ద్వారా విద్యా సందేశం, తదుపరి ముఖ్య అతిథి వారి సందేశం,క్రీడా పోటీలు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు, సాయంత్రం 5 నుండి 7 వరకు సాంప్రదాయ సంస్కృతి యొక్క వేడుకలు, రాత్రి 7 గంటల నుండి ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడును.



**రెండవ రోజు :–** జనవరి 19, 2025 కార్యక్రమ వివరాలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు క్రీడా పోటీలు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు, సాయంత్రం 5 నుండి 7 వరకుసాంప్రదాయ సంస్కృతి యొక్క వేడుకలు రాత్రి 7 గంటల నుండి ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడును.

**3వ రోజు:–** జనవరి 20, 2025 ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాంప్రదాయ వంటల పోటీలు, సా 4 గంటల నుండి 5 గంటల వరకు ముగింపు వేడుక,5 గంటల నుండి 7 గంటల వరకు సాంప్రదాయ సంస్కృతి యొక్క కమ్యూనిటీ వేడుక,7 గంటల నుండి ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు.



**జనవరి 18 నుండి 20వరకు జరుగు అదనపు కార్యకలాపాలు**

నేలపట్టు, అటకానితిప్ప వద్ద పక్షుల పరిశీలన. బి.వి పాలెం వద్ద బోటింగ్ కార్యకలాపాలు సూళ్లూరుపేటలో అన్ని వాటాదారులతో కూడిన సాంప్రదాయ వంటల పోటీ సూళ్లూరుపేటలో సాహస కార్యక్రమాలు నేలపట్టు, అటకానితిప్ప, బి.వి పాలెం మరియు సూళ్లూరుపేట సందర్శనల కోసం ఉచిత బస్సు సేవలు పైన తెలిపిన రోజువారి కార్యక్రమాల అన్నిటిని వీక్షించేందుకువచ్చు సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సీసీ కెమెరాల ద్వారా, డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ వారిచే ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ ను చూడటానికి వచ్చు ప్రజలందరికీ అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ ను తిలకించేందుకు ప్రజలలో అవగాహన కల్పించి వారందరిని వచ్చేటట్లు చూడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొని ఫ్లెమింగో ఫెస్టివల్ –2025ను పండగ వాతావరణంలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా రిజిస్ట్రార్, ఆర్డీఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పత్రికా రంగంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తూ 17 సంవత్సరాల సుదీర్ఘ వసంతాలు జరుపుకొని 18వ వసంతంలో పయనిస్తున్న నిస్వార్థ ప్రయోజనాలకు సాక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల కోసం వారి మెరుగైన జీవనం కోసం, బహుజనుల రాజ్యాధికారం కోసం కృషి కలుపుతున్న సూర్య దినపత్రిక, పాఠకుల మన్ననలు పొందుతున్న నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్‌ను తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ జి.శ్రీరామ్ కుమార్, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్‌రావు శుక్రవారం వారి కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక తిరుపతి జిల్లా బ్యూరో ఇంచార్జి పరమేశ్వర్ రాజు, తిరుపతి అర్బన్ రిపోర్టర్ రాజేష్ ఉన్నారు.





# గంగా సాగరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



(మొదటిపేజీ తరువాయి)

సుమిత్ కుమార్ దాదాపు మూడు గంటల పాటు అక్కడే ఉండి క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి, చీలాపల్లి వేలూరు సీఎంసి ఆసుపత్రులకు తరలించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య అందించాలని జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్ ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ట్రిప్పర్ డ్రైవర్ అతివేగంగా నడపడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు బస్సులోని ప్రయాణికులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన తాలూకా పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ప్రమాద ఘటనపై సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు శతఘాతులకు మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు.



## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం పారిశుధ్య నిర్వహణ కార్యక్రమము నిర్వ హించవలెనని ఆదేశించి ఉన్నారు. పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని దినసరి కూర గాయల మార్కెట్ నందు18వ తేదీ ఉదయం 9 గంటలకు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమము నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. పై కార్యక్రమమునకు పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమర్నాథరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుల్జార్, రవి, కౌన్సిలర్లు పట్టణ ప్రముఖులు ప్రజాప్రతినిధులు ఎన్జీవో సభ్యులు ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## పదవీ విరమణ పీడీకి ఎమ్మెల్యే నివాళి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి కల్పించి పలువురిని క్రీడా కారులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు వివనోద్ కుమార్‌కు ఎమ్మెల్యే డాక్టర్ పాశింసునీల్‌కుమార్ నివాళి అర్పించారు. గురువారం సాయంత్రం పీడీ మృతి చెందిన విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే శుక్రవారం ఉదయం చర్చి కాంపౌండ్‌కు వెళ్లి స్వర్గస్తులైన రిటైర్డ్ పిడి వినోద్ కుమార్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## కోడిపందెం స్థావరంపై పోలీసుల దాడి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అరవపాలెం పంచాయితీ దరఖాస్తు ప్రాంతంలో కోడిపందేల స్థావరంపై శుక్రవారం స్థానిక ఎస్‌ఐ చిన్న బలరామయ్య, సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు, రెండు కోళ్లను అదుపులోకి తీసుకుని 1400 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే ఇంటి వద్ద గొబ్బెమ్మ పాటలు సందడి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఇంటి వద్ద శుక్రవారం గంగవరం మండలంలోని సుద్ద గుండ్ల పల్లె గ్రామానికి చెందిన కొంత మంది మహిళలు ఎమ్మెల్యే ఇంటి వద్ద గొబ్బెమ్మ పాటల పాడి సందడి చేశారు. పల్లె పాటలు అందరినీ ఆకట్టుకు న్నాయి. ఆ పాటలను ఆసక్తి గా తిలకించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అదేవిధం గా సాంప్రదాయ జానపద కళలను ప్రోత్సహిద్దామని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి సూచించారు.



## శ్రీవారి సేవలో నియోజకవర్గ బీజేపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠనాథ స్వామిని వైకుంఠ ద్వార దర్శనాన్ని బీజేపీ నేతలకు కోలా ఆనంద్ టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి సూచనలతో ఏర్పాటు చేశారు. ఈ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని 10రోజులు టీటీడీ అధికారులు నిర్వహించే ప్రత్యేక వైకుంఠ ద్వార దర్శనాలు పురస్క రించుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నాయకులు ప్రత్యేకంగా దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, తనయుడు కునాటి జ్ఞానేశ్వర్, జిల్లా యువమోర్చా ఉపాధ్య క్షులు సజ్జా హరీష్, తొట్టంబేడు మండల యువమోర్చా అధ్యక్షులు సూర బిందు కుమార్ పాల్గొన్నారు.



## ఎస్వీయుకు అంబులెన్స్ వితరణ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 27 లక్షల విలువ గలిగిన అంబులెన్స్‌ను సమకూర్చింది. శుక్ర వారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్వీయూ శాఖ అధునాతన సౌకర్యాలతో అంబు లెన్స్‌ను ఎస్వీయు వర్సిటీ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు చేతుల మీదగా వర్సిటీకి అందించింది. వర్సిటీలో ఉన్న అంబులెన్స్ పాతబడిపోవడంతో వర్సిటీ విసి, రిజిస్ట్రార్లు అభ్యర్థన మేరకు ఈ అత్యంత అధునాతనమైన అంబులెన్స్‌ను యూనియన్ బ్యాంక్ సమకూర్చింది. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫీసర్లు, ఎస్వీయు ఫైనాన్స్ ఆఫీసర్ నాగేష్‌లు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి అందచేత : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గపరిధిలోని ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) చెక్కులను ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ అందచేశారు. శుక్రవారం ఉదయం క్యాంప్ కార్యాలయం నందు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యం కోసం సిఎంఆర్ఎఫ్‌ను సకాలంలో అందచేస్తూ ఆదుకుంటున్నట్లు తెలిపారు. వాకాడు మండలం పల్లిపాలెం గ్రామంకు చెందిన పాకాల గౌతమ్‌కి 7 లక్షల రూపాయలు, చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామానికి చెందిన భరత్ కుమార్‌కు 1.30 లక్షల రూపాయలు మంజూరు చేసిన చెక్కులను అందించారు. గత ప్రభుత్వం హయాంలో ముఖ్య మంత్రి సహాయనిధిని నిర్వీర్యం చేశారని తెలిపారు. ఇపుడు చంద్ర బాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ నియోజక వర్గం పరిధిలో 6 నెలల్లోనే 34 మందికి 50 లక్షల 56 వేల రూపా యలు ముఖ్యమంత్రి సహాయనిధి అందించామన్నారు. ఈ కార్యక్ర మంలో తూర్పుకనుపూరుకు చెందిన ఒబ్బాయి శివకుమార్ వాకాడు మండల అధ్యక్షులు మధుసూధనరెడ్డి, విజయశేఖరరెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## రాక్ పార్క్‌ను పునరుద్ధరించాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శిలాతోరణం సమీపంలో శేషాచల ప్రాంతంలో దొరికే అరుదైన శిలసంపదతో రాక్ పార్క్‌ను పునరుద్ధం చాలని ధర్మ సంస్థాపన పరిషత్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి తూపల్లి నంద కిషోర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం తిరుమల రాక్ పార్క్ ఆయన సందర్శించారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే భక్తుల సందర్శన కోసం 2వేల సంవత్సరంలో రాక్ పార్క్ ఏర్పాటు చేశారు. అయితే రాక్ పార్కు శిథిలావస్థకు చేరుకోవ డం శోచనీయమన్నారు. టిటిడి యాజమాన్యం వెంటనే రాక్ పార్క్‌ను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే సహజ శిలప్రదర్శన రాళ్లకు పేరు పలకలు పెట్టాలని కోరారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కోటిగుంట గిరిజన కాలనీలో టిఎంఆర్ ప్రిన్సిపల్,సామాజిక సేవా కార్యకర్త, మల్లాంకు చెందిన ఎస్కె రహంతుల్లా ఆధ్వర్యంలో రెండోరోజు గిరిజన కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక నాయకులు దువ్వూరు శేషురెడ్డి, ఎంపీటీసీ మధురెడ్డిల చేతులు మీదుగా 50 కుటుంబాలకు దుప్పట్లను అందజేశారు. గురువారం నెల్లూరు నగరానికి చెందిన మహతి పెయింట్స్ అధినేత మురుగేషన్ కుమారుడు ఆత్విక్ పుట్టిన రోజును పురస్కరించుకుని రెండోరోజు సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్ మేనేజర్ ఆశా శ్రీనివాసులు పాల్గొన్నారు.



## అవినీతి అధికారిపై చర్యలు తీసుకోండి

### టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎంపిడిఓపై చర్యలు తీసుకోవా లని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి అన్నారు. మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శిరసనంబేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య మాట్లాడుతూ ఎంపిడిగా విధులు నిర్వహిస్తున్న అధికారికి దళిత సర్పంచ్ లన్న, దళిత ప్రజా ప్రతినిధులు అన్న చాలా చులకనన్నారు. మండలంలోని శిరసనం బేడు గ్రామ పంచాయతీలో అధికారికంగా ఒకరికి ఇవ్వలసిన పంచా యతీ వర్క్‌లను అవినీతికి పాల్పడుతూ పంచాయతీ తీర్మానం లేకనే ఇంకొకరికి ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. అనంతరం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళికృష్ణారెడ్డి మాట్లాడుతూ సూళ్లూరు పేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయశ్రీ పార్టీల కు అతీతంగా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపిన పంచా యతీ తీర్మానం తీసుకుని వెండర్‌లో ఉన్న వారికే పంచాయతీ వర్క్‌లు కేటాయించాలని తెలిపిన ఈ అధికారి మాత్రం అవినీతి అక్రమాలకు పాల్పడుతూ విధులు నిర్వహిస్తుందన్నారు. ప్రతి అగ్రిమెంట్‌కు డబ్బులు వసూల్ చేస్తున్నారని, మండలంలో ఉన్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల దగ్గర కూడ నెల నెల మామూళ్లు వసూళ్లు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆ అధికారి ఆగడాలను ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. గతంలో ఈ అధికారి ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్నప్పుడు గత వైసీపీ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ప్రజలకు ఏమైన సమస్య వచ్చినప్పుడు ఓ నాయకులు దగ్గరకి పంపించేవారని, అలా చేయడం వల్ల ఆ పార్టీ తీవ్రంగా వర్గ విభేధాలు ఏర్పడ్డాయన్నారు. మండలంలో టీడీపీలో ఎక్కడ కూడ వర్గవిబేధాలు లేవని, తామంతా సూళ్లూరు పేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సమిష్టిగా పని చేస్తున్నామని వారు తెలిపారు. ఇలాంటి అధికారులు ఎక్కువ రోజులు విధులు నిర్వహించడం వల్ల మండలా నికి చెడ్డ పేరు వస్తుందన్నారు. సర్పంచ్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా ఈమె వ్యవహరిస్తున్న తీరుతోనే పార్టీలో కుంపటి తలెత్తుతుందని ధ్వజమెత్తారు. ఈ విషయమై నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్నా నాయకులును కలిసి సమగ్ర నివేదికను అందించి ఆమె చర్యలు తీసుకుంటామన్నారు.





## రాక్ పార్క్‌ను పునరుద్ధరించాలి

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుమల శిలాతోరణం సమీపంలో శేషాచల ప్రాంతంలో దొరికే అరుదైన శిల సంపదతో రాక్ పార్క్ ను పునరుద్ధించాలని ధర్మ సంస్థాపన పరిషత్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి తూపల్లి నంద కిషోర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం తిరుమల రాక్ పార్క్ ఆయన సందర్శించారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే భక్తుల సందర్శన కోసం 2 వేల సంవత్సరంలో రాక్ పార్క్ ఏర్పాటు చేశారు. అయితే రాక్ పార్కు శిథిలావస్థకు చేరుకోవడం శోచనీయమన్నారు. టిటిడి యాజమాన్యం వెంటనే రాక్ పార్క్ ను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి భక్తులుకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే సహజ శిల ప్రదర్శన రాళ్లకు పేరు పలకలు పెట్టాలని కోరారు.

# ఘోర రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే గురజాల, ఎంపీ దగ్గుమళ్ళ తీవ్ర దిగ్భ్రాంతి

**- అర్ధరాత్రి అధికారులతో సమన్వయం.. మెరుగైన వైద్య సేవలకు కృషి**
**- మృతదేహాలకు వేగంగా పోస్టుమార్టం, స్వస్థలాల తరలించడానికి చొరవ.**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** చిత్తూరు సమీపంలో గంగాసాగరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడం, 22 మంది గాయాలపాలవడంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అర్ధరాత్రి ప్రైవేట్ ట్రావెల్ బస్సును టిప్పర్ ఢీకొన్న ప్రమాద విషయం తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు మెరుగైన వైద్యం అందించాలని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పీఎ కుమార్ స్వామి యాదవ్, ఇతర సహాయకులు సంఘటనా స్థలానికి, అటు నుండి చిత్తూరు ఆసుపత్రికి చేరుకొని వైద్యులతో సమన్వయం చేశారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని చీలాపల్లి, రాణిపేట, వేలూరులోని సీఎంసీ ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేశారు. క్షతగాత్రులకు చిత్తూరు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాదంలో మరణించిన నలుగురికి వేగంగా పోస్టుమార్టం నిర్వహించి వారి స్వస్థలాలకు పంపించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మృతదేహాలను వారి స్వస్థలం తిరుపతి, కన్యాకుమారి కి తరలించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నాను. ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు చిత్తూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతదేహాలను స్వస్థలాల పంపించే ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



**మృతుల కుటుంబాలకు ఎంపీ దగ్గుమళ్ళ పగాఢ సానుభూతి...**

చిత్తూరు సమీపంలోని గంగా సాగర వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన పై.. తక్షణం స్పందించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే సమయంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృత్యువాత పడడం, 22 మంది గాయాల పాలవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణం చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు తామంతా బాసటగా నిలుద్దామంటూ ఆయన పిలుపునిచ్చారు.

# నేటి నుంచే ఫ్లెమింగో ఫెస్టివల్ -2025 పండుగ సంబరాలను విజయవంతం చేద్దాం

**- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**
**- ప్రకృతి, సంస్కృతి ,జీవవైవిద్యాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం - కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**





**సూళ్ళూరుపేట, మేజర్‌న్యూస్:** ఫ్లెమింగో ఫెస్టివల్ 2025- ప్రకృతి, సంస్కృతి, జీవవైవిద్యాల మహోత్సవాన్ని ఈనెల 18,19 మరియు 20 తేదీలలో ఘనంగా నిర్వహించడం జరుగుతందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం సూళ్లూరుపేట పులికాట్ సరస్సు, అటకాని దిబ్బ ఏర్పాట్లు పరిశీలన అనంతరం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు ప్రారంబోత్సవం, ముగింపు కార్యక్రమంకు సంబంధించిన వేదిక ఏర్పాట్లను జిల జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎమ్మెల్యే నెలవెల విజయశ్రీ తో కలసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సుమారుగా 4 సంవత్సరాల తర్వాత మనం ఫ్లెమింగో ఫెస్టివల్ -2025 నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. గత నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాకు విచ్చేసినప్పుడు ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పునఃప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారని, అందులో భాగంగా జనవరి 18, 19, 20 తేదీల్లో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సూళ్ళూరుపేట నియోజకవర్గంలోని 5 ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దొరవారిసత్రం మండలం నేలపట్టు, సూళ్ళూరుపేటలో అటకాని తిప్ప, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు ప్రారంబోత్సవం మరియు ముగింపు కార్యక్రమం ఇక్కడే నిర్వహించబడుతుందని తెలిపారు. అడ్వెంచర్, స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ సిటీ నుండి, షార్ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బి.వి.పాలెం బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సారి కొత్తగా శ్రీ సిటీ వారి సౌజన్యంతో శ్రీ సిటీలో దేశ నలుమూలల నుండి అటవీ సంపదకు సంబంధించి తడినేలల్లో వచ్చే పక్షుల పరిశేలించే ఎన్జిఓలు, తిరుపతి, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ, పారిశ్రామికవేత్తలను అందరినీ తీసుకొచ్చి ఫ్లెమింగో పక్షుల అభయారణ్యం, పులికాట్ పక్షుల అభయారణ్యం గురించి అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సరస్సు ద్వారా ఎంతో మంది మత్స్యకారులు ఆధారపడి ఉన్నారని, వారి జీవనోపాధిని పెంచాలని అన్నారు. అభయారణ్యంపై ఆధార పడిన, వైజ్ఞానిక సమాజం, స్థానిక సమాజం పట్ల ప్రజలకు ,పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. రేపు ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంబోత్సవం కానున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా టూరిజం మంత్రి వర్యులు విచ్చేయనున్నారని, మూడు రోజులు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రులు రానున్నారన్నారని. తిరుపతి జిల్లా నుండి, సమీపంలోని నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుండి ప్రజా ప్రతినిధులు అదేవిధంగా ఈ పండుగకు తమిళనాడుతో పాటు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారని, ఇప్పటికే సోషల్ మీడియాలో సందడి నెలకొందని, ప్రజలందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని పారిశుధ్యం, ఆహారం మొదలైన అన్ని రకాల ఏర్పాట్లు చేసామన్నారు. పిల్లలు, పెద్దలతో వచ్చి తిరుపతి జిల్లా అతిధ్యాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. పక్షులను వీక్షించడానికి సందర్శకుల కోసం అటవీశాఖ, టూరిజం శాఖ ద్వారా గైడ్‌లు మరియు పక్షులను వీక్షించడానికి బైనాక్యులర్‌లను ఏర్పాటు చేసామని తెలిపారు. అన్ని చూసి అవగాహన పెంచుకొని ఈ పక్షులను రక్షించడంలో మీరు భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ మూడు రోజు పిల్లలు,కుటుంబంతో వచ్చి జిల్లా యంత్రాంగం ఇక్కడ అందించిన సౌకర్యాలను ఆస్వాదించాలన్నారు. కెమెరాలు, డ్రోన్లు, క్రౌడ్ మేనేజ్మెంట్ కి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారి. నెల పట్టు, పులికాట్ సరస్సు ల పై అవగాహన కలిగిఉండాలని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగు సంవత్స రాలుగా జరగని ఫ్లెమింగో ఫెస్టివల్ ని ఈ సంవత్సరం జనవరి 18, 19, 20 తేదీలలో మూడు రోజులు ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సహకారంతో ఫ్లెమింగో ఫెస్టివల్ ని జరుపుకోబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా , ఆర్డిఓ కిరణ్మయి, సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వేదిక ఇన్చార్జి డ్వామా పి డి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో ప్రముఖులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ విప్,గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి పిఆర్ఓ రవి. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.





# హాస్టల్ వీధికి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**పుత్తూరు (పిచ్చాటూరు) మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పిచ్చాటూరు పట్టణం లోని టీచర్స్ కాలనీ వద్ద గల ప్రభుత్వ బాలికల బీసీ సంక్షేమ హాస్టల్ కు వెళ్లే రహదారి రోడ్డుకు సిమెంట్ రోడ్డు వేసే పనులను శుక్రవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్యార్థినీలు ఎదురుచూస్తున్న కల నేటికీ సాకారమైందని ఎమ్మెల్యే తెలిపారు. హాస్టల్ కు వెళ్లే విద్యార్థినిలకు దారి సౌకర్యం లేక దుస్థితిలో ఉన్న ఈ రహదారికి రూ 18 లక్షల నిధులతో సిమెంట్ రోడ్ నిర్మాణం చేస్తున్నామన్నారు. పనుల నాణ్యత పై అధికారులు ఎక్కడ రాజీ పడవద్దు అని పనులు చేసే నిర్వాహకులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే రెండు కోట్ల నిధులతో పిచ్చాటూరు మండలంలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. మరో రెండు కోట్ల సిమెంట్ రోడ్డు పనుల కైనా కూటమి ప్రభుత్వం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వీధు లకు మహర్దశ వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ త్రయం రాష్ట్రంలోని అభివృద్ధి పనులు, సంక్షేమం పరుగులు తీస్తున్నాయని దీమా వ్యక్తపరిచారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఇలాం గోవన్ రెడ్డి, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, అరుణ్ ప్రకాష్, సుబ్రమణి, చిన్న, ఎమ్మెస్ రవి, ఢిల్లీ, రాజేశ్వరి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.







### బీసీ, ఎస్సీ కార్పొరేషన్‌ల ద్వారా వంద శాతం సబ్సిడీతో

# రుణాలు పంపిణీకి బ్యాంకర్‌లు సహకరించాలి

## - కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ వర్గాల వారి జీవనోపాధులు మెరుగుపరచడానికి సబ్సిడీతో బ్యాంక్ ఋణాలు మంజూరుకు కృషి చేస్తున్నదని, రుణాల మంజూరులో ప్రభుత్వం సూచించిన మేరకు వందశాతం లక్ష్యాలను సాధించడానికి బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో బి.సి కార్పొరేషన్, ఎస్ సి కార్పొరేషన్ ఈడిలు బ్యాంకర్‌లతో కలసి జిల్లా కలెక్టర్ స్పెషల్ డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల జీవనోపాధులు మెరుగుపరచే దిశగా బిసి, ఎస్‌సి కార్పొరేషన్‌లతో పాటు ఈబిసి, రెడ్డి, కమ్మ, కాపు, బ్రాహ్మణ, వైశ్య క్షత్రియ కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ఆ మేరకు జిల్లాలోని బ్యాంక్‌లకు రుణాల మంజూరులో లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. స్వయం ఉపాధి, జెనెరిక్ మందుల షాప్‌లు ఏర్పాటు, ఎంఎస్‌ఎంఈ కింద ఈ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రుణాల మంజూరులో అర్హతలను పూర్తిగా పరిశీలించాలన్నారు. బిసి లకు జెనెరిక్ మందుల షాపుల ఏర్పాటుకు, కాపులకు ఎంఎస్‌ఎంఈల కింద రుణాల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎంఎస్‌ఎం ఈ కింద ప్రతి యూనిట్‌లో ముగ్గురు నుండి ఐదుగురు సభ్యులు ఉండేలా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి అర్హులను గుర్తించి ఋణాలు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ సబ్సిడీని 3 శ్లాబ్ లుగా విభజించి రాయితీ అందించబడుతుందన్నారు. స్వయం ఉపాధి కింద బిసి ఎస్‌సి లకు వ్యవసాయం, పశు పోషణ, మోటార్ వాహనాల విభాగం, పరిశ్రమల స్థాపన, వ్యాపారం, ఇతర సేవలకు రుణాల మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో బిసి కార్పొరేషన్‌తో పాటు ఈబిసి, రెడ్డి, కమ్మ, కాపు, బ్రాహ్మణ, వైశ్య క్షత్రియ కార్పొరేషన్‌ల 2,800 యూనిట్లు, ఎస్. సి కార్పొరేషన్ ద్వారా 678 యూనిట్ల మంజూరుకు జిల్లాలోని బ్యాంకర్ లకు బ్యాంకుల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విషయంలో బ్యాంకర్‌లు చొరవ చూపాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాల అమలుకు తద్వారా ఆర్థిక అసమానతల తొలగింపుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పథకాలకు బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తో రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బిసి, ఎస్సి కార్పొరేషన్ ఈడి లు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, ఎల్‌డిఎం హరీష్, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, డిఎల్‌డిఓ రవికుమార్, వివిధ బ్యాంక్‌ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ఘనంగా నిర్వహించండి : తిరుపతి కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్పీ మణికంఠ చందోలు, జెసి శుభం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య తదితర సంబంధిత అధికారులతో కలిసి ఈ నెల 26 న నిర్వహించనున్న 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అధికారులతో జూమ్ సమావేశము నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పూర్తి పర్యవేక్షణ ఆర్డిఓ చేయాలని, గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, స్టేజ్ డెకరేషన్ ను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, సీటింగ్ ఏర్పాట్లను అర్బన్ తహశీల్దార్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం, అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎం అండ్ హెచ్ఓ, పారిశుద్ధ్యం, తాగునీరు ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్, శకటాలను సంబంధిత శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను క్రోడీకరించి స్పీచ్ నోట్ రూపొందించడం, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాటను సమాచార పౌర సంబంధాల శాఖ పర్యవేక్షించాలని, వివిధ శాఖలలో పనిచేసిన వారి నైపుణ్యాలను గుర్తించి జాబితాను వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు పంపించాలన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ వారు నిరంతర పవర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవ్వరికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ నందు డిఆర్ఓ నరసింహులు కలెక్టరేట్ ఏవో భారతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాజనీతిజ్ఞుడికి ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానం

**- దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**
**- ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజా గోపురం వద్ద శ్రీకృష్ణదేవరాయ జయంతిని వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్ప మాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజా నీతిజ్ఞుడైన శ్రీకృష్ణదేవరాయలు దేశ చరిత్రలోనే అత్యున్నత పాలనతో అటు ఆధ్యాత్మిక చింతన ఇటు జీవన వైవిధ్యాన్ని అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అంజూరు తారక శ్రీనివాసులు కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి రాజగోపురం వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద జయంతి వేడుకలను చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక బలిజ సంఘం నాయకులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్ప మాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీకృష్ణదేవరాయ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు 554 ఏళ్ల తర్వాత కూడా ఆయన ను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ఆయన పరిపాలన దక్షిత ప్రజల జీవనం కోసం విస్తృతంగా చెరువులు నిర్మించడం, ఆధ్యాత్మిక చింతనకు గుళ్ళు ఏర్పాటు చేయడం రాజనీతిజ్ఞతో అత్యున్నత పరిపాలన చేసిన శ్రీకృష్ణదేవరాయలు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. నేటి యువత శ్రీకృష్ణదేవరాయలు స్ఫూర్తితో సమాజ హితం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు ఉప్పు కృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, స్వర్ణ మూర్తి, అంజూరు వెంకటేష్ బాబు, కంట ఉదయ్ కుమార్, ఉత్తరాజీ శ్రవణ్ కుమార్, మైనంపాటి మస్తాన్, సుర సురేష్, వల్లం గోపి, పత్తి మణి, సెనీరుకుపం శేఖర్, మున్నా రాయల్, ఈశ్వరయ్య, కొటె నరేష్, అంజూరు కృష్ణ, గంగాధరం, సుబ్బారావు, గోపి, జొన్న గడ్డల రవి, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయండి : కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లిలో రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం, తాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం శెట్టిపల్లి, ఉప్పరపాలెం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, రోడ్లు తదితరాలను ప్రజారోగ్య, ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. రోడ్లు సరిగా లేవని, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, త్రాగునీరు నిర్దిష్ట సమయంలో వదలడం లేదని ప్రజలు కమిషనర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శెట్టిపల్లి, ఉప్పరపాలెంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మురుగునీటి కాలువలు శుభ్రం చేసి, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. ప్రతి రోజూ నీటి సాంద్రత పరిక్షాలు చేపట్టి, ఒక నిర్దిష్ట సమయంలో తాగునీరు సరఫరా చేయాలన్నారు. రోడ్లు కూడా గుంతలు లేకుండా పూడ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.



ఉప్పరపాలెం ప్రజలకు త్రాగునీరు సరఫరా అయ్యేందుకు తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## బి.వి పాలెం ఓడరేవును పరిశీలించిన జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**తడ, మేజర్ న్యూస్:** నేటి నుండి మూడు రోజులపాటు జరగనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా తడ మండలం భీములవారిపాలెం ఓడరేవు వద్ద ఏర్పాటు చేసిన బోటు షికారును తిరుపతి జిల్లా ఇన్చార్జి ఎస్పి మణికంఠ చందోలు శుక్రవారం సందర్శించారు. అనంతరం పరిసర ప్రాంతాలు అన్నిటిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఓడరేవుకి విచ్చేస్తున్నటువంటి సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడరేవును సందర్శించేందుకు అధికంగా పర్యాటకులు వస్తారని వారికి అన్ని శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తెలియజేయాలని కోరారు. ఎస్పీ తో పాటు జె సి శుభం బన్సల్, డి.ఎస్.పి చెంచు బాబు, సూళ్లూరుపేట సిఐ పి మురళీకృష్ణ, తడ ఎస్సై కే కొండప్ప నాయుడు, తాసిల్దార్ శరత్ బాబు, టిడిపి నాయకులు బొమ్మన శ్రీధర్, బొమ్మన ఏకాంబరం, ప్రభుత్వ శాఖ అధికారులు, టిడిపి నాయకులు ఉన్నారు.



## వృద్ధులు దుప్పట్లు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలతో పాటు వృద్ధుల సంక్షేమానికి కూడా కృషి చేయాలని ఏక్తా యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ కోరారు. ఏక్తా యాంటీ కరప్షన్ జాతీయ సహాయ కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద సాధువులకి దుప్పట్లు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో ఎంతో మంది సాధువులు, వృద్ధులు వంతెన మీద నిద్రిస్తూ చలికి ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..వీరికి తమవంతు సాయం చేయాలనే ఉద్దేశంతో సంక్రాంతి నాడు కుల మతాలకు అతీతంగా దుప్పట్లు అందచేశారు. ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమానికి ప్రతి ఏటా బడ్జెట్ నిధులు కేటాయించి వారికి చేయూత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ దర్శిని పత్రిక విలేఖరి యాసిన్, జాతియా మానవహక్కుల సంగం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కలాం, సీపీఎం నాయకులు అన్వర్. ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బ్యానర్లు చించిన వారిని అరెస్ట్ చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆరు నెలలుగా జనసేన పార్టీ బ్యానర్లు కొంతమంది ఉద్దేశపూర్వకంగానే కావాలనే జనసేన పార్టీ బ్యానర్లని జన సేన బ్యానర్లు. ఫ్రేమ్‌లతో పాటు ఎత్తుకొని వెళ్ళిపోతున్నారు. ఇప్పటికి చాలాసార్లు ఈ విషయం పట్ల పోలీస్ శాఖకు తెలియపరచడం జరిగింది. కానీ వ్యక్తులను నిర్ధారించలేక పోయారు, ఇప్పుడు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ జనసేన పార్టీ తరఫున బ్యానర్లు వేస్తే అవి కూడా ఎత్తుకొని వెళ్ళిపోయారు, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు వీఎంసి థియేటర్లో గేమ్ చేంజర్ సినిమాలో బ్యానర్లను చించి వేయడం జరిగింది. సందర్భంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ కంప్లైంట్ ఇచ్చి న్యాయం చేయాలని కోరడం జరిగింది. నిందితులను పట్టుకొని శిక్షించాలని తెలిపారు. లేనియెడల జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో జనసేన తొట్టంబేడు అధ్యక్షులు పేట చంద్ర. పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి. సురేష్ పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న జనసేన నాయకులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఒక సెల్ ఫోన్ దొరకడం జరిగింది . తిరుచనూరు క్యాటరింగ్‌లో పని చేస్తూ ఒక వ్యక్తి దొంగ తనం చేసి శ్రీకాళహస్తి పట్టణ బస్టాండ్‌లో తాగి పడి ఉండి జనసేన నాయకులు పేట చిరంజీవి. పేట చంద్ర సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు. తిరుచనూరు సురే ష్‌కి సమాచారం అందించడం జరిగింది. ఈ సంద ర్భంగా చిరంజీవి. పేటచంద్ర టూ టౌన్ ఎస్ఐ చక్రవర్తి. సమక్షంలో ఆ సెల్ ఫోన్ అప్పజెప్పడం జరిగింది. కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## నందమూరి తారక రామారావు వర్ధంతి సభకు హాజరుకండి

**- పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఉదయం 9:00 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం నకు మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆధ్వర్యంలో పాలాభిషేకం ఘనంగా నివాళులర్పించ బడును కనుక ఎన్టీఆర్ అభిమానులు. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన కలిగించాలి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, ప్రజలకు హెల్మెట్ వాడకంలో అవగాహన కలిగించాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ఎవరు ఉల్లంఘించారాదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని . వాహనాలు నడిపేటప్పుడురహదారి సూత్రాలను పాటిస్తూ హెల్మెట్ ధరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో ఈ మేరకు టెలికాన్ఫెరెన్స్ నిర్వహించి, ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు.జనవరి 18వ తేదీ శనివారం ప్రతి కార్యాలయంలో పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించినట్లు ఈ మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో శనివారం తప్పనిసరిగా పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో బాలాజీ పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

### శిరస్త్రాణం ధరించండి...
## ప్రమాదాల నుండి రక్షణ పొందండి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శిరస్త్రాణం ధరించండి ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణం సాగించాలని జిల్లా రవాణా శాఖాధికారి మురళీమోహన్ తెలిపారు. శుక్రవారం చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్కరు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాల్ని పాటించేలా ఉండాలని మరియు హెల్మెట్ ధారణ విధివిధానాలని పాటించాలన్నారు. హెల్మెట్ తో ప్రయాణం బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకోమని ప్రయాణం సాగించాలని సూచించారు. మోటర్ వాహనాల చట్టం 1988, సెక్షన్ 129 ప్రకారం ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు, అతని వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ను ధరించాలని మరియు మోటార్ వాహన చట్టం రూలు 138(యఫ్) ప్రకారం డీలర్ ద్విచక్ర వాహన అమ్మేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ తో పాటు వాహనాన్ని అమ్మ వలెనని ఆ విషయంపై అందరికీ అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ సిగ్నల్ సంబంధించిన కరపత్రాలు మరియు హెల్మెట్ అవగాహనకు సంబంధించిన కరపత్రాలని వాహనదారులకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోటర్ వాహనాలు తనిఖీ అధికారి సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అతికానాజ్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.







## విశాఖ ఉక్కు పరిశ్రమకు పునర్జీవం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన ప్రత్యేక చొరవతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు పునర్జీవం లభించిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల తెలిపారు. శుక్రవారం చిత్తూరు నగరం లోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట నిలబెట్టుకోవడం కోసం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారన్నారు. నాడు 1999లో అప్పటి దేశ ప్రధానమంత్రి వాజ్ పాయ్ ప్రభుత్వాన్ని ఒప్పించి విశాఖ స్టీల్‌కు ఆర్థిక ప్యాకేజీ తెచ్చి ఉపిరి పోసిన చంద్రబాబు, నేడు మళ్లీ దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ఆంధ్రుల సెంటిమెంట్ వివరించి, ప్రైవేటీకరణ ఆపించి, ఆర్థిక ప్యాకేజీ వచ్చేలా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ కే దక్కిందన్నారు.

### వారాహి గ్రూప్ ఆధ్వర్యంలో
## ఉచిత వైద్య శిబిరం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వారాహి గ్రూప్ ఆధ్వర్యంలో వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బెంగళూరువారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వారాహి గ్రూప్ అధినేత హేమంత్ రాయల్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్యాన్సర్, గుండె, కిడ్నీ, డయాలసిస్, బిపి షుగర్, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీ మెడికల్ అండ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో 19-1-2025 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు లినార్డ్ హైస్కూల్ పుంగనూరు నందు ఉచితంగా పరీక్షించివారి కోసం వైద్య నిపుణుపుణులచే డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత చికిత్సలు చేయబడతాయని తెలిపారు.

## గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సీసీలతో గృహ నిర్మాణ పనుల ప్రగతి పై శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న గృహాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. మండలంలో 1612 గృహాలకు గానూ, 1295 గృహాలు పూర్తి అయ్యాయని 381 గృహాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. బేస్మెంట్ లెవెల్ లో 62 పనులు, లింటెల్ లెవెల్ లో 71, రూఫ్ లెవెల్ లో150, రూఫ్ కంప్లీషన్ స్టేజ్లో 97 గృహాలు ఉన్నాయని ఎంపీడీవో తెలిపారు. క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణ పనులను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలని ఎక్కడా బిల్లుల చెల్లింపులో ఆలస్యం ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంజనీర్ ఇంచార్జ్ బాలచంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హేమలత, ఉపాధి హామీ ఏపీవో మురుగేషన్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నాగమణి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణారెడ్డి, దేవేంద్ర, విజయలక్ష్మి, రెడ్డి పల్లవి పాల్గొన్నారు.

## దళితులంతా ఏకమై దళిత సత్రాన్ని సాధించుకోవాలి



**ఐరాల మేజర్‌న్యూస్:** అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా దళితులంతా ఏకమై దళిత సత్రాన్ని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాణిపాకం దళిత సత్రం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విశ్రాంత సహాయ కమిషనర్ జి కేశవులు పిలుపునిచ్చారు. శుక్రవారం కాణిపాకంలో 14 స్థానిక దళిత ఉభయ దారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో దళితులకు కేటాయించిన సత్రాన్ని ఆలయ అభివృద్ధి నిమ్మితమై ఆలయానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆలయ అధికారులు 2000 సంవత్సరం నుండి దళితులకు ఇవ్వాల్సిన సత్రాన్ని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా ఈనెల 19వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు అగరంపల్లి జడ్పీ హైస్కూల్ ఆవరణంలో కాణిపాకం దళిత సత్రం సేవాసమితి ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించడం తలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేష్ స్వేరో కోరారు. ఈ కార్యక్రమం దళితుల హక్కుల కోసం జరుగుతున్నందున రాజకీయా పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కాణిపాక ఈఓ పెంచల కిషోర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి,మాజీ ఎంపీటీసీ నటరాజన్, గుణశేఖర్, చిరంజీవి, మునస్వామి, సత్య, శ్రీకాంత్, పలువురు దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి విద్యా వనరుల కేంద్రాన్ని మూసేశారు

**పెద్దపంజాణి మేజర్‌న్యూస్:** లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపంజాణి మండల విద్యా వనరుల కేంద్రాన్ని అర్ధాంతరంగా మూసేశారు. గత ఆరు నెలలుగా పెద్దపంజాణి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖారులు విధులు నిర్వహించకుండా స్థానిక మండల పరిషత్ కార్యాలయం మిద్దె పైన విధులు నిర్వహించడం గమనార్హం. కాగా విద్యా వనరుల కేంద్రం మూసివేతపై స్థానిక అధికారులకు ఎలాంటి సమాచారం లేకపోవడం గమనించదగ్గ విషయం. కాగా స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి అనుకొని ఉన్న మండల విద్యా వనరుల కేంద్రం పలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని కూడా స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పెద్దపంజాణి మండల విద్యా వనరుల కేంద్రాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# కాణిపాకంలో వైభవంగా సంకట హర గణపతి వ్రతం

**- ఘనంగా బంగారు రథోత్సవం : ఆలయ ఈఓ వెంకటేశు**

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం అత్యంత వైభవంగా ఉదయం 10 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించిన సంక టహర గణపతి వ్రతంలో పలువురు భక్తులు పూజలు చేసి ముక్కు బడులు తీర్చు కున్నారని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. అలాగే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం,ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈవో పేర్కొన్నారు. ఈపూజా కార్యక్రమంలో పలువురు భక్తులు,స్థానికులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నార న్నారు. ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్‌కు ఒకరు అనుమతి అని వారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అనువాయితిగా మారింది. అందులో 1.సంకట అనగా కష్టములు, 2.హర అనగా నసింప చేయునది,3. చతుర్థి అనగా,4 వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతీకారమైన తిథి కావున పర్వదినాన్ని పురష్క రించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం,వివాహం,ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటు వంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతమును పురా ణంలో మహర్షులు తెలియజేసి యున్నారని వారు తెలిపారు. అటువంటి ఈవ్రతమును వినా యక డే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి సన్ని ధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు, మోక్షాదు లకు మోక్షము, వ్యాపారిస్టులకు వ్యాపారము, ఉద్యోగ సమస్య ఉద్యోగం వంటి రెట్టింపు ఫలి తములు కల్గును.కాబట్టి యావన్మాది భక్తాదులందురూ కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినా యక స్వామివారి సన్ని ధినందు ఆస్థాన మండపంలో నిర్వహించిన సంకట హర చతుర్థి పర్వ దిన్నాన్ని పురష్కరించుకొని పలువురు భక్తులు సంకట హర గణపతి వ్రతం పూజా కార్యక్ర మంలో పలువు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలిగారని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, హరిమాధవ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, సూపర్ డెంట్లు వాసు, కోదండపాణి, బాల రంగరాజులతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు.

## రాయల చెరువు పేటలో ఓం శక్తి మాల ధారణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండ లంలోని రాయల చెరువు గ్రామ పేటలో సుమారుగా 70 మందికి పైగా ఓం శక్తి మాల ధారణ చేశారు శక్తి పద్మ భక్తులకు అమ్మవారి మాలలు వేసి ఇరుముడిలను కట్టారు. ఈ సందర్భంగా టీం మేనేజర్ తడుకు మునిరాజు మాట్లాడుతూ అమ్మ వారి మాలలను ప్రతి ఏడాది గ్రామంలో సుమారు 200 మందికి పైగా ధరించి మేల్మరుత్తూరులోని అమ్మవారి సన్నిధిలో ఇరుముడిని చెల్లించడం ఆనవాయితిగా వస్తున్నదన్నారు ఈ క్రమంలోనే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ప్రతిమను విశేషంగా అలంకరణ చేశారు కార్యక్రమంలో కార్యనిర్వాహకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తుల విశేష సందులో పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన అంబికా దర్బారు బత్తి యాజమాన్యం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని రాయలచెరువులో వెలసిన శ్రీ శక్తి పీఠాన్ని ప్రముఖ అగరుబత్తి అంబికా దర్బార్ బత్తి ఉత్పాదకులు అంబికా కృష్ణ శుక్రవారం సందర్శించారు. వీరికి పీఠం మేనేజింగ్ సెక్ర టరీ శ్రీకాంత్ సాదర స్వాగతం పలికారు, ఆస్థాన పండితులు రమేష్ శర్మ పీఠం విశిష్టత దేవతల గురించి తెలియజేసి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతీ స్వామిని వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠ ప్రతినిధులు, అంబికా అగర్బత్తి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వ హించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ...



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక సూర్య కాలమాన పట్టికను తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ డివి రమణ శుక్రవారం పంచాయతి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక మంచి మంచి కథనాలను అందిస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వార్తలను ప్రచురించాలన్నారు.

# లైసెన్స్ దరఖాస్తు దారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన

**- జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈరోజు స్థానిక జిల్లా రవాణా శాఖాధికారి తిరుపతి కార్యాలయంలో హాజరైన లైసెన్స్ దరఖాస్తు దారులందరికీ హెల్మెట్ దారుణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక మోటర్ వాహనాలు తనిఖీ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వాడే హెల్మెట్ తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాల్ని పాటించేలా ఉండాలని మరియు హెల్మెట్ ధారణ విధివిధానాలని ప్రదర్శించారు. మోటో వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు నిర్దేశించారని హెల్మెట్ ధరించేలా కాకుండా హెల్మెట్ మీ సంక్షేమం అనే విషయాన్ని గుర్తెరగాలని అన్నారు. మోటరోహణలో తనిఖీ అధికారి అధికారి అతికానాజ్ మాట్లాడుతూ హెల్మెట్ తేనె ప్రయాణం యమలోకానికి సోపానమని హెల్మెట్ ని బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకోమని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ మోటర్ వాహనాల చట్టం 1988 సెక్షన్ 129 ప్రకారం ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు, అతని వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ను ధరించాలని, మోటార్ వాహన చట్టం రూలు 138(ఎఫ్)ప్రకారం డీలర్ ద్విచక్ర వాహన అమ్మేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ తో పాటు వాహనాన్ని అమ్మ వలెనని ఆ విషయంపై అందరికీ అవగాహన కల్పించారు. తదుపరి ట్రాఫిక్ సిగ్నల్ సంబంధించిన కరపత్రాలు, హెల్మెట్ అవగాహనకు సంబంధించిన కరపత్రాలని వాహనదారులకి పంపిణీ చేయడం జరిగింది.

## టీటీడీ ప్రక్షాళనకు కూటమి చర్యలు తీసుకోవాలి : నరసింహులు నాయుడు



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రంలో సనాతన ధర్మం మరింత విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం టిటిడిలో సమూలన ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని మాజీ రాష్ట్ర ఉద్యోగులసంఘ నాయకులు, జనసేన సీనియర్ నాయకులు ఎం నరసింహుల నాయుడు అన్నారు. తిరుపతిలో తొక్కిస్తే లాటలో భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు సనాతన ధర్మం ఆచరించే వ్యక్తిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో చిత్తశుద్ధితో దాన్ని అమలు చేయాల్సిన అవసరం కూడా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు చైర్మన్ కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. తిరుపతి సంఘటనకు బాధ్యత వహించి అదనపు ఈవో వెంకయ్య చౌదరి బాధ్యత నుంచి తప్పుకోవడం సమంజసంగా ఉంటుందన్నారు. టిటిడి జేఈవోగా వీరబ్రహ్మం ఇంకా కొనసాగుతున్నారని, అదనపు బాధ్యతలు అప్పగించడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. టిటిడి జేఏవో అన్ని మతస్థుడు కాకా అప్పట్లో అమరావతిలో ప్రజావేదిక కూల్చివేతకు కారకుడని గుర్తు చేశారు. తిరుపతిలో జరిగిన భక్తులు తొక్కిసలాట జరిగిన సంఘటనలో సకాలంలో ఎస్పీ స్పందించారని, అటువంటి ఆయనను బదిలీ చేయడం విడ్డూరమని, వెంటనే ఆయన బదిలీని ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. తిరుమల కొండపై తమకు పెద్దలు అండదండలు మెండిగా ఉన్నాయని, తిష్ట వేసి కార్యక్రమాలకు అడ్డు తగులుతు న్నారని పేర్కొన్నారు. ఈ విషయాలు అధికారులకు తెలిసిన ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు పునరావతం కాకుండా టీటీడీ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సివిల్ అడ్మినిస్ట్రేషన్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. దానికి ఎమ్మెల్యే కి బోర్డులో అవకాశం కల్పిస్తే స్థానిక సమస్యల పట్ల అవగాహనతో వాటి పరిష్కారానికి సుఖమనం అవుతుందన్నారు. ఈ విషయాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## రహదారి ప్రమాదాలపై అవగాహన




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో రహదారి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనవరి 16వ తేదీ నుండి రోడ్డు భద్రత ఉత్సవాలు ప్రారంభం కావడం జరిగింది అని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలతో వాహ నాలు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిధిలో గల ఆరు మండలాల్లో గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 158 ప్రమాదాలు జరి గాయని ఇందులో 75 మంది చనిపోవడం జరిగిందని. 179 మంది గాయపడడం జరిగిందన్నారు. ప్రమాదాల్లో 40 శాతం ప్రమాదాలు కేవలం ద్విచక్ర వాహనదారులు గురిఅవుతూ ఉన్నారని, ఈ ప్రమా దాలు హెల్మెట్ లేకుండా నడపడం వల్ల, అతివేగంగా,నిర్లక్ష్యంగా వాహ నాలు నడపడం, సెల్ ఫోన్ వాడుతూ వాహనాన్ని నడపడం వల్ల జరు గుతున్నాయని తెలిపారు. వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలియజేశారు. అతివేగంగా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం చేయరాదని, అందరూ రహదారి నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరాలని కోరారు.



## అన్న క్యాంటీన్‌కు విరాళం అందించిన సుమన్ చౌదరి

**రేణిగుంట, మేజర్ న్యూస్:** అన్న క్యాంటీన్ కు పదివేల రూపాయలు విరాళం అందించిన సుమన్ చౌదరి. తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు సుమన్ చౌదరి పదివేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో రవి నాయుడు, ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి...

**- డీఎం అండ్ హెచ్ఓ డా. సంధ్యారాణి**



చిత్తూరు, మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కలిసికట్టుగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి టి సంధ్యారాణి పేర్కొన్నారు. శు క్రవారం పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, 2025, క్యాలెండర్‌ను డాక్టర్ సుధారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వెజ్ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అందించే సేవలను వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందరూ కలిసికట్టుగా అందించాలని అప్పుడే ప్రజల్లో ప్రభుత్వం పైన మన వైద్య ఆరోగ్యశాఖ పైన ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ప్రజలకు సేవలు అందించడంలో ఉద్యోగులందరూ సమానమేనని అన్నారు. అలాగే పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. అన్ని యూనియన్లు కలిసికట్టుగా పబ్లిక్ సేవలో నిమగ్నమై సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, భోగేశ్వర పెళ్లి, జాన శేఖర్, శ్రీనివాసమూర్తి, మోహన్ శెట్టి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, జయ భారతి, సతీష్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

### అర్జీదారులకు ఆపన్న హస్తం అందించి

# మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి

**ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 11 మందికి రూ. 34.50 లక్షలు అంచచేసిన కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివార్తి నాని**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రగిరి మండలం నారా వారిపల్లెకి తన స్వగ్రామానికి సంక్రాంతికి విచ్చేసిన సమయంలో తనను కలిసిన పలువురు అర్జీదారుల సమస్యలను సావధానంగా విని ఆపన్న హస్తం అందిస్తూ 11మందికి చంద్రగిరి, రామచంద్రపురం, తిరుపతి రూరల్, పులిచెర్ల దొరవారి సత్రం మండలాలకు చెందిన వారికి సుమారు రూ. 34.50 లక్షల ఆర్థిక సాయం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించి తమ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పలువురు అర్జీదారులు ఎంతో మంచి హృదయంతో వారిని ఆదుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి చల్లగా ఉండాలని దీవించారు. చెక్కులను జిల్లా కలెక్టరేట్ తిరుపతి నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జె.సి. శుభం బన్సల్‌తో కలిసి అర్జీదారులకు అందజేశారు. కె.అశ్విక్ రెడ్డికి రూ.3 లక్షలు, ఎ.పట్టాభి రెడ్డికి లక్ష రూపాయలు, చంద్రగిరి మండలం, నారావారిపల్లికి చెందిన నాగరత్నమ్మ భర్తకు రూ.2లక్షలు, సందీప్ రెడ్డికి రూ.3లక్షలు, ఆర్.రాధా కృష్ణయ్యకు రూ.5 లక్షలు, వాసుదేవనాయుడుకు రూ.4లక్షలు, సుబ్రహ్మణ్యంకు రూ.4లక్షలు, దామోదర్ నాయుడుకు రూ.2 లక్షలు, గుణశేఖర్ నాయుడుకి రూ.2లక్షలు, మనోరంజనికి రూ.3.5లక్షలు, అరుణ భర్త వి.రమేష్‌కి రూ.5 లక్షలు సీఎం సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేశారు.





# కోలాహలంగా ఏటి పండుగ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలో ఏటి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా వేల మంది ప్రజలు మధ్య ఘనంగా ఏటి పండుగ నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకుని నాయుడుపేట స్వర్ణముఖి నదిలో జరుగుతున్న ఏటి పండుగకు శుక్రవారం జనం వేల సంఖ్యలో పోటెత్తారు. ముడో రోజు శుక్రవారం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఉప్పొంగిపోయారు. పట్టణం నుంచే కాకుం డా జిల్లా నలుమూలల నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. నదివద్ద చిన్ననాటి స్నేహితుల రింపులు, కొత్తగా పెళ్లయిన యువజంటల కేరిం తలు, మహిళల ఆట పాటలతో సందడి చేశారు. చిన్నారులు పోటాపోటీగా గాలిపటాలను ఎగురవేశారు. నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యం లో సీఐ బాబి, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.





**ఉల్లాసంగా...ఉత్సాహంగా...** ఈ ఏడాది ఏటి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రజలు ఉల్లా సంగా ఉత్సాహంగా గడిపారు. శుక్రవారం నిస్సీ ఈవెంట్స్‌కు చెందిన మేర్లపాక హరి అర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమాలతో పాటు ప్రముఖ యాంకర్లు, బుల్లితెర నటులు విచ్చేసి సందడి చేశారు. స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ డాక్టర్ నెలవల



సుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణ రెడ్డి, మాజీ మంత్రి పారస వెంకట రత్నం, గున్నం సేవ ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, సిరసం బెట్టి విజయభాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, యువ నాయకులు నెలవల రాజేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్.రఫీ, సూళ్లూరుపేట జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్‌కూమార్, నాయకులు పాల్గొన్నారు.

**ముడోవ రోజుతో ముగిసిన ఏటి పండుగ...** మూడు రోజుల పాటు వేల మంది ప్రజల నడుమ ఆనందోత్సహాల నడుమ అట్టహాసంగా సాగిన ఏటి పండుగ కార్యక్రమం మూడోరోజు ఏటి పండుగ సందర్భంగా ముగిసింది. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా మొదలయ్యే ఈ ఏటి పండుగ కార్యక్రమం వీక్షించేందుకు ఎక్కడెక్కడ నుంచో లక్షల కొలది ప్రజలు హాజరవుతుంటారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా జరిపించడంలో మునిసిపాలిటీ వారిదే ప్రధాన పాత్ర అని చెప్పక తప్పదు. ఈ కార్యక్రమం కోసం స్వర్ణముఖి నదిని అందంగా తీర్చిదిద్దడం కోసం మునిసిపల్‌శాఖ వారు ప్రణాళిక బద్ధం గా దాదాపుగా కొన్ని రోజులు పాటు శ్రమించి ప్రజలు తిరిగేందుకు ఆడుకునేందుకు అనుగుణంగా తయారుచేసి ఈ మూడు రోజులు పాటు లక్షలాది మంది ప్రజల రోజు వేసే చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తూ తిరిగి మరుసటి రోజు మధ్యాహ్నం కల్లా అందంగా ముస్తాబు చేస్తుంటారు ఈ కార్య క్రమంలో మున్సిపల్‌కార్మికుల శ్రమ విశేషంగా తెలుపుకోదగ్గది. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎక్కడ ఆకతాయిల అల్లర్లకు తావివ్వకుండా పోలీస్ వారు అన్ని విధాల జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ మూడు రోజుల పాటు ప్రజలకు ఎనలేని అనుభూతులు అందించటానికి నాయకులు రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అనేక అనుభూతులు అందిస్తారు. మొదటిరోజు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక కార్యక్రమ వివరాలు తెలియజేశారు. అనంతరం నాయుడుపేట గొప్పతనాన్ని తెలియజేస్తూ నాయకుల ప్రసంగాలతో ప్రారంభించారు. రెండవ రోజు పాట కచ్చేరి డాన్స్ షోలు ఆకట్టుకున్నాయి,మూడవరోజు జబర్దస్త్ కమెడియన్లచే అనేక కార్యక్రమాలతో ప్రజలను అలరిం చారు. ఇలా మూడు రోజులపాటు అద్భుతంగా కొనసాగుతు చుట్టుపక్కల మండలాల ప్రజలను విశేషంగా ఆకట్టు కుంటుందనటంలో ఎటువంటి అతిశక్తి లేదు. రూ.25లక్షలు బడ్జెట్‌తో చేపట్టిన ఏటి పండుగ ప్రారంభించినప్పటి నుంచి ఎప్పుడూ లేని విధంగా ప్రజలందరికీ తెలిసేలా కూటమి ప్రభుత్వ నాయకులు ఖర్చుల పట్టికను ఏర్పాటు చేయడం విశేషం.



## వైభవంగా సంకట హర గణపతి వ్రతం

**ఘనంగా బంగారు రథోత్సవం: ఈఓ**



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం అత్యంత వైభవంగా ఉదయం 10 నుంచి 11గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించిన సంకటహర గణపతి వ్రతంలో పలువురు భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం,ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. ఈపూజా కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానికులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారన్నారు. ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్‌కు ఒకరు అనుమతి అని వారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అనువాయితిగా మారింది. అందులో 1.సంకట అనగా కష్టములు, 2.హర అనగా నసింప చేయునది,3. చతుర్థి అనగా,4 వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతీకారమైన తిథి కావున పర్వదినాన్ని పురష్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం,వివాహం,ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటువంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతము ను పురాణంలో మహర్షులు తెలియజేసి యున్నారని వారు తెలిపారు. అటువంటి ఈవ్రతమును వినాయక డే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు,మోక్షాదులకు మోక్షము,



వ్యాపారిస్టులకు వ్యాపారము, ఉద్యోగ సమస్య వంటి రెట్టింపు ఫలితములు కల్గును. కాబట్టి యవన్మాది భక్తులుఅందురూ కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధి నందు ఆస్థాన మండపంలో నిర్వహించిన సంకట హర చతుర్థి పురష్క రించుకొని పలువురు భక్తులు సంకతహర గణపతి వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి స్వామి వారి కృపకు పాత్రులు కాగలిగారని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, సూపర్ డెంట్లు వాసు,కోదండపాణి బాల రంగరాజులతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు అని ఆలయ ఈవో కె.పెంచలకిషోర్ తెలిపారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఇంతటితో ఆపండి అని చెప్పిన ఎన్.బి.కె.ఆర్ డైరెక్టర్



**కోట మేజర్ న్యూస్ :** విద్యానగర్ ఎం.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ ధర్నా ఎందుకు చేస్తున్నారో అసలు అర్థం కావట్లేదు అని అన్నారు. కళాశాలలో కొంతమంది టీచర్స్ గవర్నమెంట్ టీచర్స్ కి ఏ విధంగా శాలరీస్ ఇస్తారో మాకు ఆ విధంగా శాలరీస్ ఇవ్వాలి అని కోర్ట్ లో కేసు వేశారు అని చెప్పారు కోర్ట్ ఇద్దరికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు.

కోర్ట్ తీర్పు కొన్ని యాజమాన్యం కి అనుకూలంగా రాలేదు అని సుప్రీంకోర్టులో కేస్ వేసాము అని తెలిపారు. కేసు నడుస్తుండంగా ఈ విధంగా ధర్నాలు చేస్తే కళాశాలకు ఉన్న పేరు పరువు మొత్తం పోతుంది అని చెప్పారు. కళాశాలలో 50 మంది ఒక యూనియన్ గా ఉన్నారు అని వాళ్లు మాత్రమే ధర్నా చేస్తున్నారు అని కళాశాల కరస్పాండెంట్ తో మాట్లాడితే ఏదైనా పరిష్కరించుకోవచ్చు అని చెప్పారు. చుట్టుపక్కల్లో ఇంజనీరింగ్ కళాశాలలో ఇది చాలా ఉన్నతమైన కళాశాల అని చెప్పారు ఇట్లాంటి ధర్నాలు చేస్తే ఇంకా ఈ కళాశాల పరువు మొత్తం పోతుంది అని ఇంకనైనా ఆపండి అని చెప్పారు.

## వైష్ణవీ దేవి ఆలయం లో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసి వున్న వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## 1 కార్వేటినగరం మేజర్ పంచాయతీలో సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ వారపు సంత బీసీ కాలనీ ధర్మరాజు ఆలయ వద్ద శుక్రవారం సంపూర్ణ పారిశుద్ధ కార్యక్రమాల భాగంగా మురికి కాలవల శుభ్రం చేయ డం, వారపు సంత పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవో చంద్రమౌళి మేజర్ పంచాయతీ ఈవో నాగరత్నమ్మ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు హరిత రాయబారులు చేత పనులు నిర్వహించారు.

## వైభవంగా హరహరాశ్వర స్వామి తీర్థం కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు అనుబంధ ఆలయం కైలాసగిరి రాజీవ్ నగర్ గిరి ప్రదక్షణ మార్గంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ హరహరేశ్వర స్వామి కుంబాభిషేకం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటిరోజు అంకురార్పణ కార్యక్రమాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డి. ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్. ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి. పౌరోహితుడు అర్ధగిరి. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.



## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రమీల రాణి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, స్వర్ణముఖి ఆనికట్టి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు,ఈ సమావేశానికి ముఖ్యమైన శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచ్ లు పాల్గొన్నారు.గత సమావేశం నుండి నేటి వరకు మండలంలో జరిగిన



అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కరుగా వచ్చి వివరించాలని మండల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో సమస్యలు చూడాలని మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు.మండలంలో విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు.పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు వ్యవసాయ శాఖ ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధిహా మీ,విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశు వైద్యశాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇలక సుధా రాణి,కొత్తూరు సర్పంచ్ సంచి కృష్ణయ్య, నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్ పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ ఏర్పడి 70 సంవత్సరాలు సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** భారతీయ మజ్దూర్ సంఘ ఏర్పడి 70 సంవత్సరాలైన సందర్భంగా చేపట్టిన ఉద్యమాలను సాధించిన విజయాలను కరపత్ర రూపంలో తిరుపతి ప్రెస్ క్లబ్ నందు శుక్రవారం రాష్ట్ర కార్యదర్శి బిల్లే సీనప్ప చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికుల ఆర్థిక స్వావలంబన కోసం కోసం అనేక డిమాండ్లను ప్రస్తావించడం జరిగింది. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవం గా జరపాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఒకే దేశం ఒకే చట్టం తో పనిచేస్తున్న ప్రభుత్వం ప్రైవేటు రవాణా కార్మికులకు కూడా ఒకే దేశం ఒకే టాక్స్ అనే విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ స్విమ్స్ ప్రెసిడెంట్ హేమారాణి, పిడి సుల భవర్కర్స్ ప్రెసిడెంట్ శివ, బాలకృష్ణ, రవి, సుబ్బారావు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ పై రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రాకను స్వాగతిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఈ నెల 21తేదీన ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంగా నాగయ్య కళాక్షేత్రం నందు జరిగే ఏ.క సభ్య కమిషన్ విజయవంతం చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి మాదిగ మాట్లాడుతూ మహాజననేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మాదిగ ఉప కులాలు ప్రజా సంఘాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చే ప్రజాస్వామిక వాదులు అందరూ కలిసి వచ్చి ఎస్సీ వర్గీకరణ చేయాలని కమిషన్ కు విజ్ఞప్తి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పలమనేరు నియోజకవర్గాల ఎం ఆర్ పి ఎస్, ఎం పి ఎస్, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాదిగ పలమనేరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు జై హరికృష్ణ మాదిగ సీనియర్ నాయకులు జగన్నాథ్ మాదిగ, కోటూరు మణి మాదిగ, బైరెడ్డిపల్లి మల్లికార్జున మాదిగ చౌడీరెడ్డిపల్లి వెంకయష్ మాదిగ,రామయ్య, మాదిగ కల్లూపల్లి వినోద్ మాదిగ, గంగమ్మ తోపు బాబు మాదిగ, కల్లాడు ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపి గురుమూర్తిని కలిసిన నెల్లూరు జిల్లా వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు జయకుమార్ రెడ్డి

**తడ మేజర్ న్యూస్:** తడ మండలం కార్యదర్శి యువరాజు నాయుడు, పార్టీ నాయకులు పార్తీభన్ రెడ్డితో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త మరియు తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపి, తనను గుర్తించి ఇచ్చిన పార్టీ బాధ్యతలుకు సహకారం అందించినంధుకు తడ మండలం బోడి లింగాలపాడు గ్రామస్థుడ్ను నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## బోయకొండల్లో రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి,విశిష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్మనిర్వాహణాధికారి,ఉపకమీషనర్ జే.ఏకాంబరం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తుళకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లో సంప్దదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

## బిజెపి నేత చిట్టి బాబుకు శుభాకాంక్షలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** బిజెపి నేత చిట్టిబాబు పుట్టినరోజు సందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పాముల శేషాద్రి కుమార్ చిట్టిబాబును కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

